**Event:** Free Eco-Friendly Ganesh Idols Distribution
**Dates:** 31-08-2019
**Organized by**: CSE Techwings & NSS Unit in Patabhipuram, Guntur






Paper clips

ఈనాడు
epaper.eenadu.net

# ముందస్తు వినాయక చవితి ఉత్సవాలు



వేడుకల్లో భాష్యం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు



బచ్‌పన్ పాఠశాలలో...



చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో...

**గుంటూరుసిటీ, నగరాలు(గోరంట్ల), నవభారత్‌నగర్, ఆంజనేయపేట(గోరంట్ల), న్యూస్‌టుడే :** నగరంలోని పలు పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు శనివారం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మట్టి గణనాథుని ప్రతిమలకు పూజలు చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని ప్రదర్శనలు చేపట్టారు. భాష్యం, బచ్‌పన్ ప్లే స్కూల్, రవీంద్రభారతి, కేఎల్‌పీ, ఆక్స్‌ఫర్డ్ తదితర పాఠశాలలో విద్యార్థులు మట్టి విగ్రహాలను పూజించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గుంటూరుసాంస్కృతికం, న్యూస్‌టుడే :** స్థానిక హిందూ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వినాయక చవితి పత్రి ప్రదర్శించారు. సాహితీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి, వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఎస్‌వీఎస్ లక్ష్మీనారాయణ, యువ శాస్త్రవేత్త ఎస్. పాణిని, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

**పట్టాభిపురం, న్యూస్‌టుడే :** చలపతి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో పట్టాభిపురంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. మట్టి గణపతి విగ్రహాలను చేతన బాలకుటీర్ విద్యార్థులు తయారు చేసి పూజలు చేశారు. మట్టి గణపతే..మహా గణపతే అంటూ పట్టాభిపురంలోని శ్రీపూజిత పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ బృందావన్‌గార్డెన్స్‌లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.



కేఎల్‌పీ విద్యార్థులు రూపొందించిన వినాయకుని ప్రతిమలు



రవీంద్ర భారతిలో...

Date : 01/09/2019 EditionName : ANDHRA PRADESH( GUNTUR CITY, GUNTUR WEST ) PageNo : Page 01

# మట్టి ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ

లాం(తాడికొండ)ఆగస్టు 31: మట్టి ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలని లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాల సీఈవో డాక్టర్ బీ.రవీంద్రబాబు అన్నారు. లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలోని సీఎస్ఈ టెక్ వింగ్స్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ రసాయనాల మిళితమైన ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ బొమ్మలను వినియోగించడం వలన నీటిలో ఉండే జీవరాలు లేకాకుండా, వాటిని తాగే ప్రజల అనారోగ్యం పాలౌతారని తెలిపారు. ఇది సమాజానికి ఏరకంగాను ప్రయోజనకరం కాదని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో నూరు శాతం మట్టి వినాయక విగ్రహాలనే వాడాలి సూచించారు. వాటిని ఇంటిలోని మొక్కల వద్దే నిమజ్జనం చేయాలని కోరారు. దీని వలన రోజుల వ్యవధిలోనే సారవంతమైన ఎరువుగా మారిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో సీఎస్సీ విభాగాధిపతి డాక్టర్ కే.కిరణ్‌కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.శ్రీనివాసులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాల సీఈవో, అధ్యాపకులు

### సత్యసాయి బాబా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో.....

వినాయక చవితి వేడుకల్లో మట్టి విగ్రహాలను పూజించాలని గోగినేని కనకయ్య విద్యా సంస్థల డైరెక్టర్ త్రిపురనేని మల్లేశ్వరరావు అన్నారు. శనివారం తాడికొండ సత్యసాయి బాబా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యా ర్థులు నిర్వహించిన సెమీ వినాయక చవితి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా

ఆంధ్రజ్యోతి Sun, 01 September 2019
https://epaper.andhrajyothy.com/c/43099582